


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 31 | శుక్రవారం 31-01-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## పిజి మెడికల్ సీట్ల కోటాపై సుప్రీం తీర్పు శరాఘాతం

### కేంద్రంపై బిజెపి ఎంపిలు ఒత్తిడి తేవాలి: హరీష్



**హైదరాబాద్,జనవరి30:**
పీజీ మెడికల్ సీట్లలో 50శాతం లోకల్ రిజర్వేషన్ వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు వల్ల స్థానిక విద్యార్థులు వైద్య విద్య చదివే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు చొరవ తీసుకోవాలన్నారు. అవసరమైతే దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలని విజ్ఞప్తి చేశారు. 2025 నాటికి తెలంగాణలో ఉన్న 2,924 పీజీ సీట్లలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ ప్రకారం 1,462 సీట్లు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు వచ్చేవని, తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ 1,462 సీట్లు కూడా ఆల్ ఇండియా కోటాలోకి వెళ్లిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఉంటూ మెడికల్ పీజీ చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది శరాఘాతంగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఏపీ విద్యార్థులు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోబోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని, పీజీలో ఇన్ సర్వీస్ కోటా అనేది ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచ్‌కు వెళ్లాలని, తీర్పుపై స్టే తీసుకురావాలని భారాస పక్షాన డిమాండ్ చేశారు.

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ - విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



**న్యూఢిల్లీ,జనవరి30:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

## ప్రజలు కేసీఆర్‌ను రోజూ గుర్తు చేసుకుంటున్నరు

### నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్,జనవరి30:**
తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు.. కానీ ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిరోజు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటుంటే.. కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. రాష్ట్రంలో వివిధ రకాల పంటలు పండించిన రైతులు, మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ హయంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాం. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర రావడం లేదు. రైతు భరోసా రాక, రుణమాఫీ జరగక నిరాశతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులపైన రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టాం. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి, కొంత ఆర్థిక సాయం అందజేశాం. మేము రైతులను పరామర్శిస్తుంటే కాంగ్రెస్ పార్టీ అక్కసు వెళ్లగక్కుతుంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ప్రజా పాలనలో పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిపాలన చేస్తున్నారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. రాజ్యాంగ విలువలు పట్టించుకోకుండా.. రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ. రాజకీయాలు మాట్లాడకూడదని చెప్పిన స్పీకర్ రాజకీయాలు మాట్లాడుతున్నారు. మహాత్మా గాంధీ ఆశయాలకు వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. మహాత్మా గాంధీ అబద్ధాలు చెప్పొద్దని అనేవారు.. కాంగ్రెస్ నాయకులు మాత్రం రోజు అబద్ధాలు మాట్లాడుతున్నారు. తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై స్పందిస్తాం.. కానీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలను మేము పట్టించుకోం అని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

### మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు



**నిజామాబాద్,జనవరి30:** కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించు కోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్ధిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

- ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్ - నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్
- ఎటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం - 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు

**వాషింగ్టన్,జనవరి30:** అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధకారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాన్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది.

## పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

### పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం

### బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం

**హైదరాబాద్,జనవరి30:**
ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టను న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్దతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ - ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వం లో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది.ఎక్‌స్టెప్-ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈఎక్‌స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్‌లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ,న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్దతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం, పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు






**చిగురుమామిడి, జనవరి 30**

చిగురుమామిడి మండల కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మామిడీ అంజయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నాలుగు వందల ఇరువై రోజులైన అమలుచేయని కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయనీ ధ్వజమెత్తారు. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని, గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగాచేశారన్నారు. అధికారం చేజిక్కించుకున్నతరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడలేదన్నారు.

ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులను, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని మోసానికి గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమములో సహకార సంఘం చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, కరివేద మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి, మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, భూమిరెడ్డి, సన్నిల్ల వెంకటేష్, బోయినిశ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కైలాసం, మాజీ ఎంపిటిసి పెసరి రాజేశం, నాగెల్లి రాజిరెడ్డి, లక్ష్మి నారాయణ, ఆకవరం శివప్రసాద్, బుర్ర తిరుపతి, సర్వర్ పాషా, సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీసు కమిషనరేట్ తనిఖీ చేసిన

# ఆర్గన్కైజన్, హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా





**హన్మకొండ, జనవరి 30**

వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనిఖీకై గురువారం ఉదయం పోలీస్ అతిథి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు.

ఈ తనిఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును,శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గన్కైజన్,హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచించారు. తీసుకుంటున్న ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిషినల్ డీజీపీ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుందని. మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యహహరించాల్సి వుంటుందని. బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పనితీరు తెలిసే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల్లో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, స్టేఫ్టీ ట్రాఫిక్, యాంటీ ర్యాగింగ్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై పోలీస్ జాగృతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనిఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం కమినరేట్ కార్యాలయములోని డాగ్ స్కాడ్, ఆర్మూడ్ రిజర్వ్‌లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా,రవీందర్,రాజమహేంద్రనాయక్, ఏ.ఎస్పీలు చేతన్, మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందించిన మహాత్మా గాంధీ

**- కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన సదస్సులు - డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య**





**హన్మకొండ, జనవరి 30**

కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి సమిష్టిగా కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య విజ్ఞప్తి చేశారు. జాతీయ కుష్టు నిర్మూలన దినం సంధర్భంగా గురువారం ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ ఆవరణ లో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందించిన మహాత్మా గాంధీ వర్ధంతి అయిన జనవరి 30న జాతీయ కుష్టు నివారణ దినం జరుపుకుంటున్నామని అలాగే ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిగించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వ విభగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు విశిష్టమైన సేవలు అందించడం వల్ల ప్రేవలెన్స్ రేటు ఒకప్పుడు 10000 జనాభాకు 80 నుండి 100 కేసులు ఉండగా ప్రస్తుతం 10000 జనాభాకు ఒకటి కంటే తక్కువగా నమోదు అవుతున్నాయ న్నారు. తొలి దశలోనే గుర్తించి బహుళ ఔషధీ చికిత్స ద్వారా 6-12 నెలలపాటు తగిన చికిత్స అందించినట్లయితే పూర్తిగా నయమ వుతుందని ఎలాంటి అంగవైకల్యానికి గురికాకుండా కాపాడవ చ్చునన్నారు. ఈ సందర్భంగా సర్వ ప్రేమ సొసైటి,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులను అభినంధించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రాసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం శ్రీ గురు ప్రకాష్ అధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, సెల్ఫ్ కేర్ కిట్స్ అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన తాము పని చేసిన సేవలకు కొనసాగింపుగా ఒక్కో సంవత్సరం ఒక్కో ప్రాంతంలో ఈ కార్యక్ర మంలో పాల్గొంటూ తమ వంతు సహకారం అందిస్తున్నామ న్నారన్నారు. వీరిని ఇద్దరు డిఎంహెచ్ఓ లు అభినందించారు. గురువారం ఉదయం వైద్య ఆరోగ్య సిబ్బంది, సర్వ ప్రేమ సొసైటి సభ్యులు, ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ విధ్యార్థులతో మదర్ తెరిస్సా విగ్రహం నుండి సమావేశ ప్రాంగహమ్ నుండి నిర్వహించిన ర్యాలీ ని అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారు జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ఫాతిమా జంక్షన్ లో మానవ హారం నిర్వహించడం జరిగింది. ఉత్తమ సేవలు అంధించిన జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సందేల శ్రీనివాస్, డిపిఎంఓ లు సతీష్ రెడ్డి, రవీందర్ లకు ప్రశంస పాత్రలు అంద చేయడం జరిగింది. సమావేశం అనంతరం కుష్టువ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు కలసి కట్టుగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్, ప్రిన్సిపల్ మాధవి, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమ బిందు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఫిజిఒథెరపిస్ట్ నరసింహ రెడ్డి, సర్వ ప్రేమ సొసైటి నుండి డాక్టర్ సత్యానారాయణ, సభ్యులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, రిటైర్డ్ డిపిఎంఓ శ్రీ ప్రభాకర్ రెడ్డి, డిపిఎంఓలు సతీష్ రెడ్డి, రవీందర్, అనుపమ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రాసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతికి ఘన నివాళులు

**చర్ల, జనవరి 30**

గురువారం చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ మహాత్మా గాంధీ కి ఘనా నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు.దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి పాల్గొని మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించారు . ఈ సందర్భం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికీ చేసిన సేవలను



వారి సిద్ధాంతాలను గుర్తుచేసుకున్నారు . ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గుండెపుడి భాస్కరరావు,, ఇర్ప శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మడకం పద్మ జా తాండవ రాయుడు, పటేల్, వెంకటేశ్వర్లు,కోడి రెక్కల వెంకటేశ్వర్లు, తోట మల్ల సతీషు, గుడిమెట్ల సురేష్, యాలం రమేష్, చింతయ్య , కణితి శ్రీనివాసరావు, మునిగల వెంకన్న, పూజారి రమణయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రుంజా రాజా తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి



**కరీంనగర్, జనవరి 30**

కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు పీవీ రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలోని జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, ఆర్ దేవేందర్ రెడ్డి, కల్లె పల్లి లక్ష్మయ్య, పెంచాల లక్ష్మన్ రావు, ఆర్ ప్రభాకర్, గంజి స్వరాజ్ బాబు, బెతి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతు అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధిజీ అని, ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకోవాలి, గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలి ,సత్యం,అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పర్లపల్లి వేణుగోపాల్, తూమికి పవన్ కుమార్, కె అజయ్ చక్రవర్తి, కొత్త ప్రకాశ్, దాసరి రాంరెడ్డి, బి శివ కుమార్, కె కొత్తకొండ పర్శరామ్ , ఎం ప్రతాప్, రమణ రెడ్డి, అవినాశ్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సభ్యత్వ నమోదు



**కరీంనగర్ జనవరి 30**

పారిశుద్ధ్య కార్మికుల సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ తో కలిసి గురువారం మండలంలోని సోమవారం, వెన్నంపల్లి,జాగిరిపల్లి,ఎల బోతారం,తదితర గ్రామాల్లో పర్యటించి కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు సంఘంలో గ్రామపంచాయతీ యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి కొప్పుల శంకర్ మాట్లాడుతూ అట్టడుగు గ్రామ స్థాయిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని, పీఎఫ్,ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని,మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుచేసి కేటగిర్లవారిగనే పనులు చేయించాలని, ప్రమాదవశాత్తు డ్యూటీలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం అందించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధన కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు సంఘంలో సైదాపూర్ మండలంలోని మల్టీపర్పస్ వర్కర్స్ అందరు కూడా సభ్యత్వం పొంది,హక్కుల సాధన కోసం ఏకమై భవిష్యత్ పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తంగెళ్ల రాజమౌళి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతికి బిఆర్ఎస్ పార్టీ ఘన నివాళులు

**రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత**



**చర్ల, జనవరి 30**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం చర్ల మండలంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించి అనంతరం వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేరుకు తగ్గట్లుగానే 420 హామీలు ఇచ్చి , అందులో ఏ ఒక్కటి కూడా నేటి వరకు అమలు చేయలేదని ప్రజల ఆధరణ పూర్తిగా కోల్పోయిందని వాపోయారు. అదే కెసిఆర్ హాయములో రాష్ట్రములో అన్నీవర్గాలకు న్యాయం చేకురిందని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. 420 హామీలు ఇచ్చి నేటికీ 420 రోజులైన గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తుంది. ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా మహాత్మా గాంధీ బుద్ధి ప్రసాదించాలని నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమములో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పంజా రాజు, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోంభతిని రాము,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కారం కన్నారావు, తడికల బుల్లేబ్బాయి,పాగా రాంప్రసాద్,కుప్పల నిరంజన్, సౌజన్య,సృజన్,కట్టం కన్నారావు,అంబోజీ సతీష్, ప్రేమ్,తడికల చంద్రశేఖర్,ఆర్.ఎం.పి రాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# తెల్లం పరివార్ ఆధ్వర్యంలో "దేవర పెల్లిలో
# మ్రోగిన ఆదివాసి సాంస్కృతిక సైరన్"

**ప్రారంభం అయిన మిలాన్ సమార్ సంబురాలు**

**- 5రాష్ట్రాల 9తెగల ఆదివాసీలు- కళాకారులు చే నిండిన దేవర పెల్లి ఆదివాసి కళాక్షేత్రం..**

**ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణను దశ దిశలు వ్యాపించిన ఆదివాసి డోలు దెబ్బల శబ్దంతో ఘన స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ, తెల్లం రమణయ్య తెల్లం వెంకటేశ్వరరావు ఆదివాసీలు..**





**తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం / దుమ్ముగూడెం:** ఆదివాసి వంశస్థులు తెల్లం పరివార ఆధ్వర్యంలో తెలంగాణ ఒరిస్సా ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి దేవర పెల్లికి చేరుకున్నారు. ఆదివాసి దేవరపల్లి కళాక్షేత్రం తెల్లంపరివారు వంశస్థులతో సందడి చేసింది అంగరంగ వైభవంగా ఆదివాసీ ధార్మిక వాతావరణాన్ని సంతరించుకున్నది.. ఆది వాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణకు తెల్లంపరివార్ ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ ఊరబోయిన భీమరాజు ఉత్సవ కమిటీ ఘన స్వాగతం పలికింది.తెల్లం పరివార్ మహిళలు కళాక్షేత్రం లోకి వస్తున్న డోలు దెబ్బ సాంస్కృతిక బృందానికి మరియు తెల్లం పరివార్ కుటుంబాలకు బొట్టు పెడుతూ ఆహ్వానించడం అత్యంత ఆకర్షణగా నిలిచింది.కళాక్షేత్రం లో వేదికపై ఆదివాసిలు అత్యంత ప్రీతిగా భావించే రేలా పాట, డోల్ దెబ్బ కళాకారుల నాట్యం ఆదివాసీ శ్రేణులను పులకరింప జేసింది 5రాష్ట్రాల ఆదివాసీ తెగలకు అత్యంత పగడ్బందీ తో కూడిన భోజన వసతి. బస చేయడానికి కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.. రాష్ట్రాల ఆదిత్యలకు కేటాయించిన ప్రత్యేక స్థలాల్లోకి కళాకారులు చేరుకున్నారు..వివిధ రాష్ట్రాల ఆదివాసీ తెగలు వివిధ భాషల్లో మాట్లాడు తున్న తీరు ఆసక్తిని కనపరిచింది





# టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**నరసింహులు పేట మండల విద్యాశాఖ అధికారి కె.రామ్మోహన్ రావు**

**తొలి సమయం తొర్రూరు జనవరి 30**

టీచర్స్ క్లబ్ సిగ్నేచర్ ప్రాజెక్ట్ అయిన ఆల్ ఇన్ వన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ పెద్దనాగారం లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ %ఽ% పెద్ద నాగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీ రామ్మోహన్ రావు గారు మాట్లాడుతూ సేవే పరమావధిగా ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు అవసరమైనటువంటి స్టడీ మెటీరియల్ , పరీక్ష సామాగ్రిని అందిస్తున్నటువంటి టీచర్స్ క్లబ్ సేవలను మరియు మెటీరియల్ అందించిన టీచర్స్ క్లబ్ ప్రెసిడెంట్ చింతల సురేష్ ని అభినందించారు. నరసింహులపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీ రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పదో తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు సురేష్ గారు మాట్లాడుతూ ఇప్పటికే టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో స్టడీ మెటీరియల్ అందజేశామని, ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకై టీచర్స్ క్లబ్ కృషి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలన్నారు, టీచర్స్ క్లబ్ వారు బహుకరించిన స్టడీ మెటీరియల్ ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు.



ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పెద్దనాగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి సుమన టీచర్స్ క్లబ్ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. చింతల సురేష్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వారి దాతృత్వాన్ని ప్రదర్శించి పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు ఈ సేవా కార్యక్రమాలలో టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు కొండం నరసింహారెడ్డి, రాయపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బారాస ఉద్యమకారునికి పరామర్శ




**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 30**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు భారాస నాయకులు బాణోత్ రవికుమార్ తండ్రి బిచ్య నాయక్ఇటీవల స్వర్గస్థులవగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామం రేగడితండాలో వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ ఎంపీ కవిత భారాస నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి పర్కాల శ్రీనివాస్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్ యళ్ళ మురళీధర్ రెడ్డి మహబూబ్ పాషా సంపత్ రావు సురేందర్ పొన్నాల యుగేందర్ నారాయణ సింగ్ భారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ

**లైన్స్ క్లబ్ ఆప్ తోరూరు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ ముఖ్యఅతిథిగా తొర్రూర్ సీఐ గణేష్**



**తొర్రూరు తొలి సమయం జనవరి 30**

రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన పెంచేందుకు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. లెన్స్ క్లబ్ ఆఫ్ తరుణ్ అధ్యక్షుడు చిదురాల నవీన్ కుమార్ స్వయంగా హెల్మెట్లు అందజేస్తూ, వాహనదారులకు రక్షణా అవసరాన్ని వివరించారు సీఐగణేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలను తగ్గించడానికి హెల్మెట్ ధరించడం కీలకమని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడే చర్యల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు చిదురాల నవీన్ కుమార్ తీసుకున్న ఈ మంచి ప్రయత్నాన్ని వారు అభినందించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.స్థానిక పోలీసు అధికారులు పాల్గొని, వాహనదారులకు కీలక సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, పోలీస్ సిబ్బంది , యువత, మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ కోశాధికారి లయన్ శంకర్ లయన్ వజి న పెల్లి శ్రీనివాస్ లయన్ దామెర సరేష పి జెడ్ సి లయన్ ప్రతాపని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య



**తొలి సమయం తొర్రూరు జనవరి 30**

తొర్రూరు మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సత్యం అహింస అనే ఆయుధాలతో ఆయన పోరాడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ వెల్తురు మల్లేశం ఎస్ రమేష్ జి అనిల్ బి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సాంస్కృతిక దీపాలను వెలిగించిన దేవర పల్లి

**5రాష్ట్రాల 9తెగల ఆదివాసీలు- కళాకారులు చే నిండిన దేవర పెల్లి ఆదివాసి కళాక్షేత్రం..**

**ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణను దశ దిశలు వ్యాపించిన ఆదివాసి డోలు దెబ్బల శబ్దంతో ఘన స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ, ఆదివాసీలు..**



**తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం / దుమ్ముగూడెం:** ఆదివాసి వంశస్థులు తెల్లం పరివార ఆధ్వర్యంలో తెలంగాణ ఒరిస్సా ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి దేవర పెల్లికి చేరుకున్నారు. ఆదివాసి దేవరపల్లి కళాక్షేత్రం తెల్లంపరివారు వంశస్థులతో సందడి చేసింది అంగరంగ వైభవంగా ఆదివాసీ ధార్మిక వాతావరణాన్ని సంతరించుకున్నది.. ఆది వాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణకు తెల్లంపరివార్ ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ ఊరబోయిన భీమరాజు ఉత్సవ కమిటీ ఘన స్వాగతం పలికింది.తెల్లం పరివార్ మహిళలు కళాక్షేత్రం లోకి వస్తున్న డోలు దెబ్బ సాంస్కృతిక బృందానికి మరియు తెల్లం పరివార్ కుటుంబాలకు బొట్టు పెడుతూ ఆహ్వానించడం అత్యంత ఆకర్షణగా నిలిచింది.కళాక్షేత్రం లో వేదికపై ఆదివాసిలు అత్యంత ప్రీతిగా భావించే రేలా పాట, డోల్ దెబ్బ కళాకారుల నాట్యం ఆదివాసీ శ్రేణులను పులకరింప జేసింది 5రాష్ట్రాల ఆదివాసీ తెగలకు అత్యంత పగడ్బందీ తో కూడిన భోజన వసతి. బస చేయడానికి కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.. రాష్ట్రాల అతిదులకు కేటాయించిన ప్రత్యేక స్థలాల్లోకి కళాకారులు చేరుకున్నారు చత్తీష్ గడ్ కళాకారులు వేసిన కుండుడు డోల్ రూపం



అర్ధి కళాకారుల డోల్ నృత్యం, చత్తీస్గడ్ మహిళా కళాకారుల కుచిడి మొగ్గలు కళా రూపాల ప్రదర్శన సంబురం అంబురాన్ని తాకింది వివిధ రాష్ట్రాల ఆదివాసీ తెగలు వివిధ భాషల్లో మాట్లాడు తున్న తీరు ఆసక్తిని కనపరిచింది..అనంతరం తెల్లం పరివార్ పెద్దలకు ఆదివాసి సాంస్కృతిక సేనాని షాలువాలతో సత్కారం చేశారు.



# నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

**లే అవుట్, బిల్డింగ్ నిర్మాణ అనుమతుల జారీ కోసం క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్, జనవరి 30**
భవన నిర్మాణ దారులు నిర్దేశిత నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. గురువారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో లే అవుట్ ల ఏర్పాటు బిల్డింగ్ నిర్మాణ అనుమతులకై పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భం గా లే ఔట్ అనుమతుల జారీ కోసం అమ్మవారి పేట మడికొండ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం వడ్డే పల్లి ప్రాంతం లో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి సమాచారాన్ని ధృవీకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లో నిర్మాణాలు చేపట్టే వారు ఖచ్చితం గా చట్టం లో పేర్కొన్న నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎర్షాద్ , రజిత తదితరులు పాల్గొన్నారు.

# జామా మస్జిద్‌కు నూతన కమిటీని నియమించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు

**- ప్రెసిడెంట్ గా మొహమ్మద్ నవాబ్ ఖాన్ - ఉత్తర్వులను జారీ చేసిన వక్ఫ్ బోర్డు**

**వేములవాడ, జనవరి 30**
వేములవాడ పట్టణంలోని ఉప్పు గడ్డ ఏరియా లో వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న జామా మస్జిద్ నిర్వహణ కోసం రాష్ట్ర వక్ఫ్ బోర్డు 15 మందితో కూడిన నిర్వహణ కమిటీని నియమిస్తూ వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వణాధికారి ఉత్తర్వులను జారీ చేశారు. మూడు సంవత్సరాల కాల పరిమితితో ఈ నిర్వహణ కమిటీని వక్ఫ్ బోర్డు నియమించింది.

**అధ్యక్షులుగా మహమ్మద్ నవాబ్ ఖాన్**
ఉపాధ్యక్షులుగా మోసిన్, కార్యదర్శిగా నదీమ్, సంయుక్త కార్యదర్శిగా యూసఫ్, కోశాధికారిగా షబ్బీర్, ముఖ్య సలహాదారులుగా రఫీ కుత్బుద్దిన్, అబ్దుల్ రజాక్, సభ్యులుగా నసీర్ ,జావీద్, బాబా, అఖిల్, అహ్మద్ ,నసురుల్లా ,ఖమర్ లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా నియామకమైన మహమ్మద్ నవాబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సంపూర్ణ సహాయ సహకారాలతో తనకి అవకాశం లభించిందని, శీనన్న సహకారంతో మసీదును అభివృద్ధి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శీనన్న కు,



రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చర్ల సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జవ్వాది మురళి

**గౌరవ అధ్యక్షులు గా సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాస్**

**చర్ల, జనవరి 30**
చర్ల మండలంలో గురువారం సీనియర్స్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటుకై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో సీనియర్స్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఏకగ్రీవంగా సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జవ్వాది మురళిని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాస్ ని, సెక్రటరీ గ హరి నాగ వర్మ ,గౌరవ సలహాదారుగా వెంకట్ ని ,కోశాధికారిగా కిషోర్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాసు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా సీనియర్స్ ప్రెస్ క్లబ్ లో ఉన్న పాత్రికేయులు అందరూ తమ వార్తల ద్వారా ప్రజల సమస్యను పరిష్కరించడంలో ముందున్నారని అదేవిధంగా క్రమశిక్షణతో ఉండి అందరూ ప్రజల సమస్యలను వెలికి తీసే ప్రయత్నం చేయాలని సీనియర్స్ ప్రెస్ క్లబ్ లో ఉన్న సభ్యులకి ఏ సమస్య వచ్చినా అందరము అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జవ్వాది మురళి మాట్లాడుతూ గత సంవత్సరం నేను అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో మీ అందరి సహాయ సహకారాలు నాకు అందరి నుంచి లభించాయని అదేవిధంగా నేను కూడా తోటి





పాత్రికేయులకు ఏ సమస్య వచ్చినా నా వంతు గ ముందుండి నడిపించానాని సీనియర్స్ ప్రెస్ క్లబ్ ను చర్ల మండలంలో క్రమశిక్షణ గల క్లబ్ గ మీ అందరి సహకారంతో ముందు వరుసలో ఉంచానని మరలా నామీద ఉన్న నమ్మకంతో మీరు నన్ను మళ్లీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ మీ అందరికీ నా నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా గత సంవత్సరం కాలంలో ఎటువంటి సహాయ సహకారాలు అందించానో అదే విధంగా ఈ సంవత్సరం కూడా అందరికీ నా వంతు సహకారాలు తప్పకుండ అందిస్తానని తెలియజేశారు. అదేవిధంగా కొత్తగా ఉన్న పాత్రికేయులు ప్రజా సమస్యల పైన వార్తలు మంచిగా రాస్తున్నారని కొత్త పాత్రికేయులు మరింతగా ప్రజా సమస్యలపై ద్రుష్టి పెట్టాలని ప్రజా సమస్యల పైన మన పోరాటం కొనసాగాలని అప్పుడే పాత్రికేయులుగా మనకి సంఘంలో తగిన గుర్తింపు వస్తుందని ఇటు అధికారుల నుంచి అటు ప్రజల నుండి ప్రజా సమస్యలు తీరినప్పుడు మనకు గౌరవం లభిస్తుందని అన్నారు ఆ విధంగా నూతనంగా వచ్చిన పాత్రికేయులు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన మిగతా సభ్యులకి అభినందనలు తెలియజేసి తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్స్ ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు

# సుందర్ రాజ్ యాదవ్ కే ప్రైవేట్ టీచర్ల మద్దతు

**ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్**

**హన్మకొండ,జనవరి 30**
ఫిబ్రవరి 27న జరిగే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ప్రముఖ సామాజిక వేత్త, విద్యా వేత్త, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ కూడా చైర్మన్, ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజు యాదవ్ కే మా ప్రైవేట్ టీచర్ల సంపూర్ణ మద్దతు, సహకారం ఉంటుందని, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ ప్రతినిధులు, సుందర్ రాజు యాదవ్ ను తన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి, మద్దతు తెలుపుతూ, శాలువ తో సత్కరించి అభినందనలు తెలియచేసారు. ఈ సమావేశం లో సునిల్ కుమార్ మాట్లాడుతూ,రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల కు కూడా ఓటు హక్కు రావడం శుభ పరిణామం అన్నారు,గత ఎన్నో ఏళ్లుగా ప్రయివేట్ టీచర్లు ఎదురుకుంటున్న సమస్యలు,,హెల్త్ ఇన్సూరెన్స్, 12 నెలల పూర్తి వేతనం,సంక్షేమ బోర్డు, జీవో ఎం ఎస్ నంబర్ 1,ఇలా చాలా సమస్యలు, సుందర్ రాజ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. అందుకు అయన సానుకూలంగా స్పందిస్తూ, చట్ట సభకి నా గొంతు ద్వారా మీ సమస్యలను పరిష్కారించే విధంగా చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు, అంతే కాకుండా లాక్డౌన్ సమయం లో సుందర్ రాజు యాదవ్ ప్రైవేట్ టీచర్లకు అందించిన సహాయ సహకారాలు మరువలేం అనిఅన్నారు.,సహాయం చేయమని



ఇంటికి వెళ్లి ఒక్క రోజు వేతనం ఇవ్వండి అని ఆర్థించినా,బరిలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి స్పందించలేదని విచారం వ్యక్తం చేసారు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, వాళ్ళ సమస్యలు చట్ట సభలో వినిపించే సత్తా సుందర్ రాజు యాదవ్ కే ఉందని బలంగా విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు అని అభిప్రాయ పడ్డారు,రానున్న ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సుందర్ రాజు యాదవ్ గెలుపుకు కృషి చేస్తాం అని తెలిపారు. కార్యక్రమం లో చీఫ్ అడ్వైసర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల అశోక్, టిపిటిఎఫ్ నాయకులు ముదిగొండ రాజు,ఎలికట్టే శ్రీనివాస్,అనిల్, సల్మాన్, ములుగు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా, బండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గాంధికి ఘననివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి, జనవరి 30**
అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మా గాంధీ అని అహింసా, ధర్మం, శాంతియుత పోరాటం ద్వారా హక్కులను సాధించుకోవచ్చనే గొప్ప సందేశాన్ని జాతికి అందించిన మహనీయుడు మహాత్మా గాంధీని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్,యూత్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి),డాక్టర్ బొల్లెపోగు రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్,బత్తిని రవి, నరేందర్, రావుల రమేష్, మాజీ యూత్ మండల అధ్యక్షులు అంబాల స్వామి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, పాల్గొన్నారు

## రాహుల్ విద్యాలయంలో జాతిపిత వర్ధంతికి ఘన నివాళులు

**చర్ల, జనవరి 30**





మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విద్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగ ఘన నివాళులు అర్పించారు. ముందుగా ప్రధానాచార్యులు వర్మ రాజు గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన తీరును, ఆయన చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొని జాతిపితకు నివాళులు అర్పించారు .

## గాంధీజీకి నివాళులు అర్పించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**హన్మకొండ, జనవరి 30**



మహాత్మాగాంధీ వర్ధంతిని వరంగల్ పోలీస్ కమిషనరేట్లో సిపి క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి అంబర్ కిషోర్ ఝా ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతిపిత అడుగు జాడల్లో నడవాలని, వారి స్ఫూర్తితో పనిచేయాలని సిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలని వినతి



**కరీంనగర్, జనవరి 30**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారింటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో,గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందజేశారు.రైతు భరోసా ఎకరానికి పదిహేను వేలు ఇవ్వాలని,రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా రైతుల ఖాతాల్లో వేయాలి.కౌలు రైతులకు,భూమిలేని నిరుపేదలకు ఎలాంటి షరతులు లేకుండా పన్నెండు వేలు ఇవ్వాలి.మహాలక్ష్మి పథకం కింద అర్హులైన ప్రతి మహిళకు 2500 ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి.కళ్యాణలక్ష్మి పథకం లక్షరూపాయలు తో పాటు తులం బంగారం ఇవ్వాలి అని పలు అంశాలతో వినతి పత్రాలు అందజేశారు.ఇక్కడ పాక్స్ చైర్మన్ బిళ్ళ వెంకటరెడ్డి,మాజీ ఎంపిటిసి ఓదెలు,అబ్బిడి రవీందర్ రెడ్డి, వర్నె మోహన్ రావ్,మాదం స్వామి,రవీందర్,అశోక్,సురేష్,రవి,శ్రీకాంత్,శ్రీనివాస్,అంజి,తిరుపతి,ఐలయ్య,కుమార్,వెంకటేష్,రమణాచారి,ప్రవీణ్,అనిల్,భిక్షపతి తదితరులు ఉన్నారు.

**ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా**

## మహాత్మా గాంధీ 77వ వర్ధంతి



**పెడన, జనవరి 30**
జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ శాంతి మార్గంలో ఉద్యమాలు చేస్తూ ఏదైనా సాధించవచ్చు.అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మ గాంధీ అని, భారతదేశ ప్రజలందరూ మహాత్మ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, కార్యదర్శి జవాజి నాగు, సభ్యులు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అదుపులో శాంతి భద్రతలు

**డీజీపీ ద్వారక తిరుమల రావు**

**అమరావతి,జనవరి30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు తెలిపారు. ఏడు నెలలుగా ఏపీ డీజీపీగా పని చేస్తున్నానని.. 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను అనే తృప్తి తనకు ఉందని చెప్పారు. గురువారం డీజీపీ కార్యాలయంలో ద్వారక తిరుమలరావు మీడియా సమావేశం నిర్వహించారు. తాను రిటైర్ అవుతున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తాను సంతృప్తికరంగా సర్వీసును ముగిస్తున్నానని అన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101